సాక్షి అనకాపల్లి

ఆదివారం । 28 । సెప్టెంబర్ । 2025

బీఎన్ రోడ్డు మరమ్మతులపై ప్రభుత్వ సీఎస్‌కు
కోర్టు నోటీసు

- నవంబరు 15కి మరోసారి వాయిదా వేసిన 9వ ఏడీజే కోర్టు
- వివరాలు వెల్లండించిన పిటీషనర్ తరఫు న్యాయవాది డేవిడ్

చోడవరం: బీఎన్‌రోడ్డు మరమ్మతులపై ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి కోర్టు నోటీసు జారీచేసింది. ఇప్పటికే ఈరోడ్డు పనులు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారంటూ రోడ్డు కాంట్రాక్టర్, చీఫ్ ఇంజినీర్‌ను ఏడీజే కోర్టు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. బీఎన్ రోడ్డు ను బాగుచేయాలంటూ న్యాయవాదులు, ఆర్క్స్వ చ్ఛంద సంస్థ వేర్వేరుగా వేసిన పిటీషన్‌పై స్థానిక జిల్లా 9వ అదనపు కోర్టులో శనివారం వాదనలు జరిగా యి. బీఎన్‌రోడ్డు, అనకాపల్లి–మాడుగుల ఆర్అండ్‌బీ రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, వీటిని ఎందుకు బాగుచేయించలేదో తెలపాలంటూ జులై 7, ఆగస్టు 23 తేదీల్లో ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్, జిల్లా అధికారులను కోర్టు విచారించిన విషయం తెలిసిందే. దీనిపై శనివారం వాదనలు జరిగాయి. మరింత అధ్వానంగా మారిన రోడ్డు దుస్థితిపైన, ఇటీవల విజయరామరాజుపేట వద్ద ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన విషయాన్ని కూడా పిటీషనర్ తరఫున న్యాయవాది కాండ్రే గులదేవిడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కొంత సమయం కావాలని, పనులు ప్రారంభించామని కాంట్రాక్టర్ తరఫు ప్రతినిధి, ఆర్అండ్‌బీ ఎస్ఈ కోర్టును కోరారు. ఈ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలియజేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ఆర్అండ్‌బీ చీఫ్ సెక్రటరీలకు చోడవరం కోర్టు నోటీసులు జారీ చేసింది. నవంబరు 15వతేదీన కోర్టు హాజరుకావాలని పేర్కొందని పిటీషనర్ తరఫు న్యాయవాది డేవిడ్ చెప్పారు. వర్షాలు కారణంగా రోడ్డు పనులకు అంతరాయం కలగడం వల్ల కొంత సమయం కావాలని కోరడంతో విచారణను కోర్టు వాయిదా వేసిందని డేవిడ్ చెప్పారు.

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై చర్యలు

- విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి



మాట్లాడుతున్న డీఐజీ గోపినాథ్ జట్టి

సాక్షి, అనకాపల్లి: సోషల్ మీడియాలో మహిళలను అగౌరవపరుస్తూ అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై చర్యలు తప్పవని డీఐజీ గోపినాథ్ జట్టి హెచ్చరించారు. శనివారం విశాఖ రేంజ్ పరిధిలోని ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో ప్రతీ పోస్టును క్షుణ్ణంగా పరిశీలిస్తామని, ప్రతీ జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. ఆయన పర్యవేక్షణలో ప్రత్యేక బృందాల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అభ్యంతకర పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తరచూ అభ్యంతకర పోస్టులు పెట్టే వారి వివరాలు సేకరించాలని, వీరికి సహకరిస్తున్న వ్యక్తులపై కూడా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టిన వ్యక్తుల పైన ఇప్పటికే 134 కేసులు నమోదు చేసి, 106 మందిని అరెస్ట్ చేశామన్నారు. 57 కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేయగా 25 కేసులకు సంబంధించి విచారణ కూడా చేస్తున్నామని తెలిపారు. డీఎస్పీలు కూడా వారి పరిధిలో నమోదైన సోషల్ మీడియా కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, అల్లూరి ఎస్పీ అమిత్ బర్దర్, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం జిల్లా ఎస్పీలు, డీఎస్పీలుపాల్గొన్నారు.

- ఆందోళనలో సర్వే నంబర్ 737లో సాగుదారులు
- జాబితాలో అనర్హుల పేర్లు చేర్చారంటూ ఆరోపణలు
- నిజమైన సాగుదారుల పేర్లు తొలగించారని ఫిర్యాదులు
- అందుకే గ్రామసభ వాయిదా వేశారంటూ చర్చ

ఈ సారైనా న్యాయం జరిగేనా ..?



సర్వేనంబర్ 737లో సాగు భూములు

మాకవరపాలెం:

ఏళ్లతరబడి సాగులో ఉన్న రైతులకు ఈసారైనా న్యాయం జరుగుతుందో లేదోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాగుదారుల సర్వే జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయంటూ ఫిర్యాదులు వెల్లువెత్తడం.. చోటా నాయకుల జోక్యంతో నిజమైన సాగుదారులు ఆందోళనచెందుతున్నారు. మండలంలోని రాచపల్లి రెవెన్యూలోని 737 సర్వే నంబర్‌లో 1,604 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిని 50 ఏళ్లకుపైగా సమీప గ్రామాలకు చెందిన వందల మంది రైతులు జీడి, మామిడి, ఇతర పంటలు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పట్టాల కోసం అనేక సార్లు వినతులు ఇచ్చారు. అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళనలూ చేపట్టారు. కానీ పట్టాలు అందలేదు.

పరిశ్రమల పేరుతో సర్వే..

ఈ ప్రాంతంలో ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న 290 ఎకరాల భూమితోపాటు సర్వే నంబర్ 737లో ఉన్న మరో 400 ఎకరాలను పరిశ్రమల స్థాపనకు కేటాయించేందుకు ఇటీవల సర్వే చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది చేసిన సర్వేలో 406.87 ఎకరాలు 466 మంది సాగులో ఉన్నట్టు గుర్తించి, జాబితాలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో సాగుదారుల ఎంపికపై గురువారం రాచపల్లిలో గ్రామసభ నిర్వహిస్తామని తెలిపిన రెవెన్యూ అధికారులు, అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ జాబితాలను రాచపల్లి సచివాలయం, యరకన్నపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో ప్రదర్శించి,



తహసీల్దార్ వెంకటరమణకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేత రాంబాబు, వెంకయ్యపాలెం రైతులు

అభ్యంతరాలను రెవెన్యూ కార్యాలయంలో తెలపాలని తహసీల్దార్ వెంకటరమణ సూచించారు.

ఫిర్యాదుల వెల్లువ

జాబితాలపై సాగుదారుల నుంచి ఫిర్యాదు వెల్లువెత్తుతున్నాయి. సాగులో ఉన్నా జాబితాలో పేర్లు లేవని కొందరు, సాగులో ఎక్కువ భూమిఉన్నా తగ్గించి నమోదు చేశారంటూ కొందరు పిర్యాదు చేశారు. సాగుదారుల జాబితాలో బినామీలను చేర్చి పరిహారం కాజేసేందుకు కొందరు చూస్తున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వారం రోజుల క్రితం ఆరోపించారు. సాగుదారుల ఎంపిక వివరాలపై సమాచార హక్కు చట్టం ద్వారా తహసీల్దార్‌కు ఆయన దరఖాస్తు చేశారు. స్థానికంగా ఉన్న టీడీపీ చోటా నాయకుడు చెప్పినట్టుగా వీఆర్వో, సచివాలయ సర్వేయర్ ఇష్టం వచ్చినట్టు సాగుదారుల ఎంపికలో అనర్హులను చేర్చారని బీజేపీ నేత అడిగర్ల రాంబాబు, మరి కొందరు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా ఈ ఫిర్యాదులు కొనసాగుతూనే ఉన్నాయి. 13 ఏళ్ల క్రితం పట్టాల పంపిణీ కోసం సర్వే చేయగా అనర్హుల పేర్లు అధికంగా ఉన్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. దీంతో సుమారు 100 మందికిపైగా పట్టాల పంపిణీ నిలిపివేశారు. తీరా ఇప్పుడు పట్టాలు లేని సాగు భూములకు ప్రభుత్వం పరిహారం అయినా ఇస్తుందని ఎదురు చూస్తున్న నిజమైన సాగుదారులు ఆందోళన చెందుతున్నారు. సాగులో లేని వారి పేర్లను జాబితాలో చేర్చడంతో మరోసారి నష్టపోమని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామసభను కూడా అందుకే వాయిదా వేశారని సాగుదారుల్లో చర్చ సాగుతోంది.

రీ సర్వే చేయాలి



737 సర్వే నంబర్ భూముల్లో రీ సర్వే చేయాలి. ఇప్పటికే చేసిన సర్వేలో అనర్హులను జాబితాలో చేర్చి, అర్హులైన పేదల పేర్లను తొలగించారు. కలెక్టర్ స్పందించి రీ సర్వే చేపట్టి, అర్హులకు న్యాయం చేయాలి. లేకుంటే ఆందోళన చేస్తాం.

– అడిగర్ల రాంబాబు, బీజేపీ నేత, రాచపల్లి

భూమి మాది.. పేర్లు వేరొకరివి



40 ఏళ్లకుపైగా సుమారు ఎనిమిది ఎకరాల్లో సాగులో ఉన్న మా భూమిని వేరొకరి పేరున సర్వే జాబితాలో చేర్చారు. తనకు జరిగిన అన్యాయంపై ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆ భూమే మాకు ఆధారం. న్యాయం చేయకుంటే చావే శరణ్యం.

– కిల్లాడ లక్ష్మి, వెంకయ్యపాలెం

‘డిజిటల్ బుక్’తో చట్టబద్ధంగా
బుద్ధి చెబుతాం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్



వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, వివిధ నియోజకవర్గాల సమన్వయకర్తలు

అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉంటారని, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు తగిన బుద్ధి చెప్పేందుకే ‘డిజిటల్ బుక్’ను తీసుకొచ్చారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే ‘డిజిటల్ బుక్–క్యూఆర్ కోడ్’లో నమోదు చేయాలని సూచించారు. స్థానిక రింగ్‌రోడ్డు పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ‘డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్’ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం మండలస్థాయిలో క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడైనా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు జరిగినా, భూ సమస్యలు వచ్చినా తక్షణమే క్యూఆర్ కోడ్‌లో నమోదు చేయాలని తెలిపారు. వెంటనే ఓటీపీ వస్తుందని, మళ్లీ ఎంటర్ చేయడం వల్ల యాప్‌లో అప్‌లోడ్ అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు పెరిగిపోయాయని, ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు మృతిచెందగా, 700 నుంచి 800 మందిపై కూటమి నేతలు భౌతిక దాడులు చేశారని చెప్పారు. సుమారు మూడు వేల మందిపై అక్రమ కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. కార్యకర్తలకు, నాయకులకు న్యాయం జరిగేవరకూ పోరాటాలు చేస్తామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం డిజిటల్ బుక్ ఆధారంగా వారికి చట్టబద్ధంగా బుద్ధిచెబుతామని హెచ్చరించారు. కొంతమంది కూటమి ఎమ్మెల్యేలు బహిరంగంగా భూకబ్జాలు చేస్తున్నారని, కాంట్రాక్టర్ల వద్ద నుంచి అందినంత దోచుకుంటున్నారని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యేలకు బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షించాలన్నారు. లేని పక్షంలో తప్పని సరిగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు ఈ పరీక్ష నిర్వహించే విధంగా స్పీకర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మెగా స్టార్ చిరంజీవికి, బాలకృష్ణకు మధ్య చాలా వ్యత్యాసం ఉందన్నారు. 2014–19లో లేపాక్షి ఉత్సవాలు నిర్వహిస్తున్న సమయంలో చిరంజీవిని పిలవవద్దని చెప్పిన విషయాన్ని బాలకృష్ణ గుర్తుతెచ్చుకోవాలన్నారు. చిరంజీవిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలకృష్ణ విరుచుకుపడితే కనీసం జనసేన నాయకుల్లో స్పందన లేకుండా పోయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ

మిగతా IIలో ▶

తాచేరు డైవర్షన్ రోడ్డు పనులు ప్రారంభం

బుచ్చెయ్యపేట: భీమునిపట్నం, నర్సీపట్నం(బీఎన్) రోడ్డులో విజయరామరాజుపేట తాచేరు నదిపై కోతకు గురైన డైవర్షన్ రోడ్డు పనులను అధికారులు చేపట్టారు. రెండు రోజుల వ్యవధిలో తాచేరులో మునిగి ఇద్దరు మృతి చెందారు. దీనిపై పత్రికల్లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించారు. కోతకు గురైన తాచేరు డైవర్షన్ రోడ్డు వద్ద శనివారం మధ్యాహ్నం నుంచి పొక్లెయిన్‌తో పనులు ప్రారంభించారు. తాచేరు నదిలో వరదకు కొట్టుకు వచ్చిన చెట్లు, తుప్పలు,దొంకలను తొలగించారు. దెబ్బతిన్న సిమెంట్ గొట్టాలను తొలగించి, వాటిలో స్థానంలో కొత్త పైపులను వేసి,వాటిపై గ్రావెల్ వేసి రోలింగ్ చేసి తాత్కాలికంగా వాహనాల రాకపోకలు సాగేలా చర్యలు చేపట్టారు. తాచేరు డైవర్షన్ రోడ్డు కోతకు గురవడంతో విశాఖపట్నం, పాడేరు, నర్సీప ట్నం, అనకాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రెండు నెలలుగా బీఎన్ రోడ్డులో రాకపోకలు నిలిచిపోవడంతో మూడు జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరుకు రోడ్డులో రాకపోకలు సాగిస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. తాచేరు నది సమీపంలో దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డు వద్ద నీటిలో పడి విజయరామరాజుపేటకు చెందిన 8వ తరగతి విద్యార్థి,వడ్డాదికి చెందిన రైతు రెండు రోజుల వ్యవధిలో మృతి చెందారు. పలువురు ప్రాణాలకు తెగించి తాడు సాయంతో తాచేరు నదిలో రాకపోకలు సాగిస్తున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలకు ఇప్పటికే అధికారులు స్పందించారు. తాచేరు నదిపై డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేసి వాహనాల రాకపోకలు సాగేలా చూస్తామని చోడవరం ఆర్అండ్‌బీ జేఈ సత్య ప్రకాష్ తెలిపారు.విజయరామరాజుపేట తాచేరు వంతెనపై వరదలకు దెబ్బతిన్న డైవర్షన్ రోడ్డును రెండు నెలలైనా బాగు చేయకపోవడం సిగ్గుచేటని చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పి.వి.ఎస్.ఎన్. రాజు అన్నారు. కోతకు గురైన తాచేరు డైవర్షన్ రోడ్డును శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 20 మీటర్లు దెబ్బతిన్న తాచేరు డైవర్షన్ రోడ్డుకు మరమ్మతులు చేయడంలో అధికారులు విఫలం చెందారని చెప్పారు.



పేట తాచేరు డైవర్షన్ రోడ్డు వద్ద పొక్లెయిన్‌తో చేస్తున్న పనులు

నర్సీపట్నం టీడీపీలో లుకలుకలు

- పార్టీ నేతలపై కౌన్సిలర్ విజయాంబ విమర్శలు
- కౌన్సిల్ సమావేశం నుంచి వాక్ అవుట్

నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపాలిటీలోని టీడీపీ నేతల మధ్య లుకలుకలు బయటపడుతున్నాయి. దీనికి శనివారం జరిగిన మున్సిపల్ సమావేశం వేదికైంది. మున్సిపాలిటీలోని టీడీపీ నేతలపై ఆ పార్టీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ విజయాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు తెలియకుండా టీడీపీకి చెందిన కొంతమంది నేతలు కుట్రపన్ని తన వార్డులో వారికి నచ్చిన పనులను అధికారులతో చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు వార్డులో విలువ లేకుండా చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. వారికి అధికారులు వంత పాడుతున్నారని తెలిపారు. ఈ పరిణామమం టీడీపీ నేతల్లో విస్మయం కలిగించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 18వ వార్డు కౌన్సిలర్ శెట్టి విజయాంబ తన వార్డులో జరుగుతున్న పరిణామాల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తనకు తెలియకుండానే అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు.

పారిశుధ్య నిర్వహణ సరిగ్గా చేపట్టడం లేదని చెప్పారు. ఉత్తరవాహిని సమీపంలో డంపింగ్ యార్డు వల్ల నదీజలాలు కలుషితమవుతున్నాయని, యార్డును మార్చాలని తెలిపినా అధికారులు



వాక్ అవుట్ చేసి సభ నుంచి వెళ్లిపోతున్న టీడీపీ కౌన్సిలర్ శెట్టి విజయాంబ

పట్టించుకోవడం లేదని విమర్శించారు. సొంతపార్టీ నాయకులు, అధికారుల తీరుకు నిరసనగా ఆమె సభ నుంచి వాక్‌అవుట్ చేశారు. గత పురపాలక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి కౌన్సిలర్‌గా ఈమె గెలుపొందారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో టీడీపీలో చేరారు. ఇంతలోనే తిరుగుబాటు చేయడం టీడీపీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. తన వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కనీసం సమాచారం ఇవ్వడం లేదని 19వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ బయపురెడ్డి చిన బాబు అధికారులను నిలదీశారు. సమాచారం ఇచ్చేలా చూడాలని చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి కమిషనర్‌ను ఆదేశించారు. తప్పని సరిగా సమాచారం ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని, తాము సొంతంగా పనులు చేపట్టడం లేదని, కౌన్సిల్ నిర్ణయం మేరకు జరుగుతున్నాయని కమిషనర్ సురేంద్ర బదులిచ్చారు.

పారిశుధ్యం అధ్వానంగా ఉందని మున్సిపల్ వైస్‌చైర్మన్ కోనేటి రామకృష్ణ, జనసేన కౌన్సిలర్ అద్దెపల్లి సౌజన్య తెలిపారు. అభివృద్ధి పనుల్లో కూడా వివక్ష చూపుతున్నారని రామకృష్ణ చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు అన్ని వార్డులు సమానమేనని టీడీపీ కౌన్సిలర్ సీహెచ్.పద్మావతి తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధిపై రామకృష్ణ, టీడీపీ కౌన్సిలర్ మధు మధ్య వాగ్వాదం జరిగింది. శానిటేషన్‌పై అధికారులు దృష్టిసారించాలని, వార్డుల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో సంబంధిత కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ జిల్లా న్యాయ విభాగ అధ్యక్షుడిగా సత్యనారాయణ



అనకాపల్లి: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ అనకాపల్లి జిల్లా న్యాయ విభాగ అధ్యక్షుడిగా ఆడారి స్వామి వీర వెంకట సత్యనారాయణను నియమించారు. ఈ మేరకు శనివారం కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.

పారా వాలీబాల్ వరల్డ్‌కప్‌కు ఎంపిక



గణేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం : పారా వాలీబాల్ వరల్డ్ కప్‌కు ఎంపికైన సోమిదేవపల్లి గ్రామానికి చెందిన అన్నం గణేష్‌ను శ్రీపజ్ఞా జూనియర్ కళాశాల యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించింది. ఈ కళాశాలలో పూర్వ విద్యార్థి అయిన గణేష్ వరల్డ్‌కప్‌కు ఎంపిక కావడం అభినందనీయని ప్రిన్సిపాల్ రాము అభినందించారు. గణేష్‌ను దుస్సాలువాతో సత్కరించి, రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. కళాశాల ఉపాధ్యాయులు జోగినాథం, రమేష్, ప్రకాష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు 70శాతం ఉద్యోగాలివ్వాలి

- ప్రజాభిప్రాయసేకరణలో డిమాండ్
- ప్రశాంతంగా ముగిసిన స్టీల్‌ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ



పరిష్కరించాల్సిన సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న వీసం రామకృష్ణ

నక్కపల్లి : వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే కంపెనీల్లో స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించాలని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పలువురు కోరారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న ఆశతోనే మద్దతు ఇస్తున్నామన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు, విద్య, వైద్య, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఆర్సిలర్ మిట్టల్ నిప్పన్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలో ఏర్పాటు కాబోతున్న స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అధ్యక్షతన పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ శనివారం జరిగింది. ఏఎంఎన్‌ఎస్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్ మాట్లాడుతూ నక్కపల్లి మండలం చందనాడ, డీఎల్‌పురం అమలాపురం పరిసర ప్రాంతాల్లో ఆర్సిలర్‌మిట్టల్ నిప్పన్ ఇండియా జాయింట్ వెంచర్‌తో సమీకృత స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామాల పరిధిలో 2020 ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఉక్కు ఉత్పత్తుల్లో మిట్టల్, నిప్పన్ గ్రూపు ప్రపంచంలో రెండో స్థానంలో ఉందన్నారు. 15 దేశాల్లో 36 ప్లాంట్లు ఉన్నాయన్నారు. నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేయబోయే స్టీల్‌ప్లాంట్‌లో మొదటి దశలో ఏటా 8.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి గాను రూ.67వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ప్లాంట్ ఏర్పాటయితే ప్రత్యక్షంగా పరోక్షంగా మొదటి విడతలో 30 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మాట్లాడుతూ బల్క్ డ్రగ్‌పార్క్‌కు వ్యతిరేకంగా 14 రోజుల నుంచి మత్స్యకారులు నిరాహరదీక్ష చేస్తున్నారని, ఈ పార్క్ రద్దు చేసి స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, సూరాకాసుల గోవిందు, ఏయూ విశ్రాంత ప్రొఫెసర్ రామకృష్ణారావు, జేఎన్‌టీయు విశ్రాంత వైస్‌చాన్స్‌లర్, మురళీకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, విశ్రాంత ఆర్‌జేడీ ప్రభాకర్, టీడీపీ నాయకులు మాట్లాడారు. ప్లాంట్ ఏర్పాటు చేసే పరిసర గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వీసం రామకృష్ణ, తళ్ల భార్గవ్, జడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, ఈశ్వరరావు, మత్స్యకార సంఘాల నుంచి అమ్మోరయ్య కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం ఆర్‌డీవో రమణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు.

'డిజిటల్ బుక్'తో చట్టబద్ధంగా బుద్ధి చెబుతాం

I పేజీ తరువాయి ▶

పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, పార్లమెంట్ పరిశీలకురాలు శోభా హైమావతి, జిల్లాలో వివిధ నియోజకవర్గాల పార్టీ సమన్వయకర్తలు అన్నపురెడ్డి అదీప్‌రాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్, కంబాల జోగులు, కరణం ధర్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి హేమంత్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, మండలపార్టీ అధ్యక్షుడు పెదిశెట్టి గోవింద్, కశింకోట ఎంపీపీ కలగలక్ష్మి గున్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంతానలక్ష్మిగా కనకమహాలక్ష్మి



దాబాగార్డెన్స్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం కనకమహాలక్ష్మి సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి కలువపూలతో సహస్రనామార్చన నిర్వహించారు. అలంకరణకు నగరానికి చెందిన పి సంతోష్ కుమార్‌రెడ్డి (వైఎస్సార్ సీపీ సింగపూర్ కో కన్వీనర్) డాక్టర్ వెంకట పద్మజ దంపతులు, ఏలూరుకు చెందిన ఆర్.రాంబాబు, వెంకటనాగలక్ష్మీ దంపతులు రూ.45వేలు చెల్లించి పూజలో కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

బొడ్డేడను సత్కరించిన పార్టీ నేతలు



మాజీ మంత్రి అమర్‌నాథ్ ఆశీస్సులు తీసుకుంటున్న ప్రసాద్

మునగపాక : వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్‌ను పలువురు పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం ప్రసాద్‌ను అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన విషయం తెలిసిందే. ఈమేరకు పార్టీ నేతలను కలిసి ప్రసాద్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీలను ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ తన అనుచరులతో కలిసి ప్రసాద్‌కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, పార్టీ నేతలు కాండ్రేగుల నూకరాజు, దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, మద్దాల వీరునాయుడు, మొల్లేటి శంకర్, కోనపల్లి రామ్మోహనరావు, మొల్లేటి వినోద్, ఆడారి కాశీబాబు, పిన్నమరాజు రవీంద్రరాజు, కాండ్రేగుల జగన్, బొడ్డేడ బుజ్జి, మురళి, రామకృష్ణ, ఇందల నాయుడు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటుపరం అన్యాయం



మెడికల్ కళాశాలల ప్రైవేటును వ్యతిరేకిస్తూ డీఆర్వోకు వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

తుమ్మపాల: ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం తీవ్ర అన్యాయమని, ప్రభుత్వం తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కుతీసుకోవాలంటు అనకాపల్లి కోర్టు న్యాయవాదులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన కార్యక్రమంలో అనకాపల్లి బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ జిల్లా ప్రెసిడెంట్ ఆడారి స్వామి మాట్లాడుతూ పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలను ప్రైవేటు చేయడం, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమేనన్నారు. పేద విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున బాధ్యతగా తమ నిరసన తెలుపుతున్నామని, ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలను అమలు చేసే ముందు ప్రజల మనోభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులు దీవాకర్, యుగంధర్, జగపతి, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

NARSIPATNAM MUNICIPALITY

Roc.No.448/2020/E1 Dated 27.09.2025

TENDER NOTICE

Narsipatnam Municipality inviting the following Tenders on 'e'-procurement Platform under Municipal General Funds

Sl. No.	Grant Name and No. of Works	Tender Call	Total Value	Download Starting Date & Time	Download Ending Date & Time
1.	01 Work (General Fund)	1st Call	Rs. 26.00 Lakhs	29-09-2025 by 11:00 AM	13-10-2025 by 04:30 PM

For details logon to https://tender.apeprocurement.gov.in/
Contact Ph. No. 9494189575, 7702495544

Sd/- J.Surendra
Commissioner
Narsipatnam Municipality

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఎ.పి. ఫోన్: 0891-2537792, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి (30 రోజుల నోటీసు) తెలియచేస్తూ ఋణగ్రహీతకు నోటీసు

ఋణగ్రహీత(లు): (1). M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా-I: రిజిస్టర్డు ఆఫీసు: # డి.నెం. 7-153, ... చేబ్రోలు గ్రామం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212. చిరునామా-II: మరొక ఆఫీసు: M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.50-28-16/1, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. చిరునామా-III: యూనిట్/వర్క్స్(సొంతం): M/s. శ్రీ లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్.నెం. 113, చేబ్రోలు, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212. (2) డైరెక్టర్: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ పుప్పునేని అబ్బయ్య, చిరునామా-I: # ... 50-28-16/1, టీపీటీ కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013. చిరునామా-II: శ్రీ పుప్పునేని శివ నాగేశ్వరరావు, ...

తేదీ: 20.09.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పీహెచ్‌సీ వైద్యుల నిరసన



నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన వైద్యులు

అచ్యుతాపురం రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పీహెచ్‌సీ వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు కె.శ్రావ్య, ఐ.లిఖిత మాట్లాడుతూ సివిల్ అసిస్టెంట్ సర్జన్, డిప్యూటీ సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లకు 24 సంవత్సరాల నుంచి ప్రమోషన్లు కల్పించకపోవడంతో సీనియారిటీకి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా ఈ నెల 26 నుంచి రోజుకొక వైద్య సేవ నిలిపివేయనున్నట్లు చెప్పారు. శనివారం స్వస్థ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమం, 104 సంచార చికిత్స సేవలు బంద్ చేసినట్లు చెప్పారు. 28న అధికార వాట్సప్ గ్రూప్ బహిష్కరిస్తామని వారు చెప్పారు.సీనియారిటీ పదోన్నతి కల్పించాలని, ఇన్ సర్వీస్ కోటా పెంచాలని, ట్రైబల్ అలవెన్స్ ఇవ్వాలని, సంచార చికిత్స సేవలకు గాను గ్రామాలకు వెళ్లినందుకు అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

సబ్ జైల్‌లో సమస్యలపై జడ్జి ఆరా



ఖైదీలతో మాట్లాడుతున్న 12వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ విజయలక్ష్మి

అనకాపల్లి టౌన్: స్థానిక సబ్ జైల్‌లో సమస్యలపై 12వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి విజయలక్ష్మి ఆరా తీశారు. శనివారం ఆమె జైలును పరిశీలించారు. ఈ సందర్భంగా నిందితులతో మాట్లాడారు. ఖైదీలు కోరితే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. ఖైదీలకు నాణ్యమైన ఆహారం పెట్టాలని, జైలులో పరిశుభ్రత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కిరణ్, న్యాయ సహాయకులు సాయిరాం, తులసీ రామ్, ఎంఎల్ఎస్‌సీ ప్రతినిధి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అల్పపీడనంతో అప్రమత్తం

అనకాపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తుహిన్ సిన్హా శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నీటితో నిండిన రహదారులు, వంతెనలు, కాలువలు మీదుగా ప్రయాణించకూడదని, విద్యుత్‌తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు తాకరాదని తెలిపారు. పాత చెట్లు, భవనాల గోడల వద్ద నిలబడడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు నీటి ప్రవాహం అధికమైతే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు, విపత్తుల నిర్వహణ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు లేదా 100, 112కు కాల్ చేయాలని ఆయన కోరారు.

పాముకాటుతో మహిళ మృతి



రమణమ్మ మృతదేహం

యలమంచిలి రూరల్ : వరిపొలంలో కలుపు తీస్తున్న మహిళారైతు పాము కాటుతో మృతి చెందిన ఘటన యలమంచిలి మండలం జంపపాలెంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలియజేసిన వివరాలివి. జంపపాలెం గ్రామానికి చెందిన శిలపరశెట్టి రమణమ్మ గ్రామానికి సమీపంలో తమ వరి పొలంలో గడ్డిని తీస్తుండగా పాముకాటు వేసింది. వెంటనే బంధువులు ఆమెను యలమంచిలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి కుమారుడు స్వామి పూర్ణచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు యలమంచిలి రూరల్ ఇన్‌ఛార్జ్ ఎస్‌ఐ కె.సావిత్రి తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 15.10.2025న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 15.10.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత : M/s స్వర్ణ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కేతినేడి స్వర్ణలత, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027. ప్రొప్రయిటర్ : శ్రీమతి కేతినేడి స్వర్ణలత, భర్త: కె. నెలబాలుదు చౌదరి, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027. హామీదారు : శ్రీ కె. నెలబాలుదు చౌదరి, తండ్రి: లేటు సూర్యనారాయణ, హెచ్.నెం. 1-76/1, సాగరంకాలనీ, సాగరం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027. హామీదారు : శ్రీ యనమదల శ్రీనివాసరావు, తండ్రి: నరసింహరావు, డి.నెం. 2-311/2, కృష్ణంపాలెం, శంకరం గ్రామం, వి. మాడుగుల మండలం, విశాఖపట్నం-531027.

బకాయి మొత్తం: తేది. 31.08.2025 నాటికి బకాయి రూ.38,04,396.60/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు రూపాయల అరవై పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, మాడుగుల సబ్-రిజిస్ట్రీ, మాడుగుల మండలం, సాగరం గ్రామ పంచాయితీ, సాగరం కాలనీ, జిరాయితీ పట్టా నెం. 667, జిరాయితీ సర్వేనెం. 268/2బి, 1 వార్డు, డోర్ నెం. 1-1, రోడ్డుకు ఉత్తరంవైపు, తూర్పు - పడమర 67 అ॥లు, ఉత్తరం - దక్షిణం 64 అ॥లు మొత్తం విస్తీర్ణం 477 చ॥గ॥లు లేదా 400.68 చ॥మీ॥లు స్థలం మరియు అందులోని ఆర్‌సీసీ స్లాబ్ ఇల్లు, ...

వెబ్‌సైట్: https://baanknet.com ... తేది : 24.09.2025, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి: పట్టణంలో విద్యుత్ శాఖ డీ–2 సెక్షన్ పరిధిలో జంగిల్ క్లియరెన్స్, వైర్ల మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆ శాఖ ఈఈ కె.రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. వన్‌వే ట్రాఫిక్ డౌన్, కస్పావీధి, బండిగాడివీధి, ఎన్టీఆర్ ఆస్పత్రి ఏరియా, పెరుగుబజార్ జంక్షన్ నుంచి ఎంఎస్‌రావు షాపింగ్ మాల్ వరకూ రఘురామ్ కాలనీ, చింతావారివీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్ శాఖ ఉద్యోగులకు సహకరించాలని ఆయన కోరారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విద్యుత్ శాఖ డీ–2 సెక్షన్ పరిధిలో నూకాంబిక అమ్మవారి ఆలయ రహదారి, చాకలిపేట, ఇందిరమ్మ కాలనీ, రాణీగారిపూలతోట, రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం ఏరియా, అగ్గిమట్రిచెట్టు ఏరియా, కోటవీధి ప్రాంతాల్లో సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

లేజర్ స్క్రీన్‌ను అందుబాటులోకి తీసుకురావాలి



ఆర్‌డీవో ఆయిషాకు వినతిపత్రం అందజేస్తున్న సిద్ధార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు

అనకాపల్లి టౌన్: బొజ్జన్న కొండపై నిర్మించిన లేజర్ స్క్రీన్ థియేటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం కోరారు. ఈ మేరకు ఆర్‌డీవో కార్యాలయంలో ఆర్‌డీవో షేక్ ఆయిషాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో నిర్మించిన థియేటర్‌ను నిరుపయోగంగా ఉంచడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా బాబ్జీ, పిరాట్ల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన అవసరం



జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి

అనకాపల్లి టౌన్: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ చక్రవర్తి సూచించారు. పట్టణంలోని బర్మా కాలనీలో జీఎస్టీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు స్వయంగా ఏ వస్తువుపై ఎంత జీఎస్టీ తగ్గిందో వివరించారు. ముఖ్యంగా మందులు, నిత్యావసర వస్తువులపై సుంకాలను తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తగ్గిన వస్తువులతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం ధరలు

అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు శనివారం 95 దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,300	4,930
రెండో రకం	3,600	3,980
మూడవ రకం	3,550	3,550

అనకాపల్లి సినిమాలు

రాజా	: ఓజీ
సత్యనారాయణ స్క్రీన్-1	: కిష్కింధపురం
సత్యనారాయణ స్క్రీన్-2	: టన్నెల్
పర్తిసాయి	: ఓజీ
షిర్డిసాయి	: ఓజీ
వెంకటేశ్వర	: లిటిల్ హార్ట్స్
రామచంద్ర	: మిరాయ్

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 77 యూనిట్ల రక్త నిల్వ ఉంది. ఏ పాజిటివ్-18, బీ పాజిటివ్-20, ఓ పాజిటివ్-33, ఏబీ పాజిటివ్-6 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ యూ.లోకేష్ (9703613706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 388 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 326 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి (08924–223595)ని సంప్రదించవచ్చు.

ఆటోవాలా.. విలవిల

- రోడ్డున పడ్డ బతుకులు
- ఇళ్లకే పరిమితం అయిన ఆటోలు
- ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించలేక అవస్థలు



నెహ్రూచౌక్ బస్టాప్ వద్ద బేరాలు లేక స్టాండ్‌కే పరిమితమైన ఆటోలు



ఎస్‌బీఐ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్

అనకాపల్లి: నాడు జగనన్న ప్రభుత్వం వాహనమిత్ర పథకం ద్వారా తమకు ఏడాదికి రూ. 10 వేలు ఇచ్చి ఇంటికి పెద్దకొడుకులా ఆదుకుంటే నేడు కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం పెట్టి తమ జీవితాలను ఛిన్నాభిన్నం చేసిందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ పేదల పక్షాన పోరాడతానన్నారు. అయితే ఆయనకు ఈవేమీ కనబడడం లేదని ఆటోడ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డున పడ్డ ఆటోడ్రైవర్ల జీవితాలు

రెక్కాడితే గానీ డొక్కాడని తమ జీవితాలు కూటమి ప్రభుత్వం పుణ్యమా అని రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తూ తమ జీవితాలను తలకిందులు చేశారని వాపోతున్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా తమను గాలికి వదిలేశారని మండిపడుతున్నారు. నిరుద్యోగంతో కొందరు.. నిరాక్షరాస్యత, పేదరికంతో మరి కొందరు ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. స్త్రీ శక్తి పథకం వల్ల అనేక మంది ఆటో డ్రైవర్లు ఇంటికే పరిమితం అవుతున్నారు. నెలనెలా చెల్లించాల్సిన వాయిదాలు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు.

అనకాపల్లి పరిధిలో 1200 ఆటోలు

చదువుకున్నా సరైన ఉద్యోగం లేక కుటుంబానికి భారం కాకూడదని పలువురు నిరుద్యోగులు ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. వారంతా ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అనకాపల్లి పట్టణ, మండల పరిధిలో సుమారుగా 1200 ఆటోలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి, నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. రాత్రి, పగలు అనే తేడాకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతున్నారు. దాదాపు 90 శాతం ఆటోలు నెలనెలా వాయిదాలపైనే తీసుకున్నవే. నెలకు రూ.10 వేల నుంచి రూ.15వేల వరకూ వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. మరమ్మతులు, టైర్ల అరుగుదల, తదితర రూపాల్లో ఖర్చులు నెలకు రూ.2 వేల నుంచి రూ.3వేలు వరకు ఉంటాయి. రోజంతా కష్టపడితే సంపాదన రూ.1000 నుంచి రూ.1200లోపే ఉంటుంది. ఖర్చులు పోను ఇంటికి తెచ్చేంది రూ.500 నుంచి రూ.600 మాత్రమే. ఏదైనా తేడా వస్తే రవాణాశాఖ, పోలీసుల జరిమానాల రూపంలో అదనపు భారం పడుతుంది. అన్ని సక్రమంగా ఉంటే అంతంతమాత్రంగా సాగే ఆటో రంగంపై సుమారుగా 65 వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. ఆటోతో పాటు మెకానిక్, సీటు వర్క్, స్పేర్స్ పార్ట్స్ విక్రయాల రూపంలో మరో వెయ్యి కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. స్త్రీశక్తి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడంతో సుమారుగా 45 రోజులుగా ఆటో డ్రైవర్లకు బేరాలు లేకుండా పోయాయి. ప్రధాన రూట్లతో పాటు పట్టణాల్లో కిలోమీటర్లు, రెండు కిలోమీటర్లు దూరాలకు సైతం బస్సులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆటోలు కదలని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రోజుకు రూ.200 నుంచి రూ.300 రావడం కష్టంగా మారింది. అయినా ఆటోవాలాల దయనీయ పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.



అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నర్సీపట్నం బస్ ఎక్కుతున్న ప్రయాణికులు

దయనీయంగా ఆటో డ్రైవర్ల జీవితాలు



ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా పాలన సాగించాలి. ఫ్రీబస్సు పథకం ఆటో డ్రైవర్ల జీవితాలను అధ్వానంగా మార్చేసింది. రోజుకు రెండు, మూడు ట్రిప్పులు కూడా పడడం లేదు. ఉచిత బస్సు పథకం అమలు చేసే ముందు ఆటో డ్రైవర్ల గురించి ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించి ఉంటే బాగుండేది.

– కోన రమణ, ఆటో డ్రైవర్, కూండ్రం గ్రామం, అనకాపల్లి మండలం

కిరాయిలు తగ్గాయి..



అనకాపల్లి నుంచి కుంచంగి, కూండ్రం గ్రామాల మీదుగా బుచ్చియ్యపేట మండలానికి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాను. గతంలో రోజుకు రూ.1500 వచ్చేది. ప్రస్తుతం రూ.700 రావడం కష్టంగా ఉంది. ఈ రూట్‌లో మహిళలు ఎక్కువగా ఫ్రీ బస్సుల్లో వెళ్లిపోతున్నారు. నా కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో అర్థం కావడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

– జి.శ్రీను, ఆటో డ్రైవర్, అనకాపల్లి

ఆర్టీసీలో ఉద్యోగమివ్వాలి..



చదువుకున్న ఉద్యోగాలు లేవు. ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నా.నా కాళ్లపై నేను నిలబడి బతకాలన్న ఆలోచనతో ఫైనాన్స్‌పై ఆటో తీసుకుని తిప్పుతున్నాను. ఏడాదిగా ఫైనాన్స్ బాగానే చెల్లించాను. ఈ నెల నుంచి ఆటోకు ఆదాయం లేకుండా పోయింది. వచ్చే నెలలో ఆటో ఫైనాన్స్ ఎలా కట్టాలో భయం భయంగా ఉంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లుగానే ఆటో డ్రైవర్లకు ఆర్టీసీలో ఉద్యోగాలు ఇవ్వాలి.

– ఎన్.గణేష్, రొంగలివానిపాలెం, అనకాపల్లి మండలం

ధ్యాన వేంకటేశ్వరస్వామి కనువిందు



ధ్యాన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి ప్రత్యేక అలంకరణ

కశింకోట: కశింకోటలోని వేంకటేశ్వర స్వామి ధ్యాన మందిరంలో స్వామిని వజ్ర కవచాలంకృతులతో పాటు అందంగా పూలమాలలు, తులసీ మాలలతో శనివారం అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దేదీప్యమానంగా స్వామి భక్తులకు దర్శనమివ్వడంతో భక్తి పారవశ్యంతో తరించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామాలతో అర్చించారు. నక్షత్ర హారతి ఇచ్చారు. ఆలయ అర్చకుడు రేజేటి రామచరణాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. గవరపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా అర్చకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

పుణ్యకోటి వాహనంపై తిరువీధి సేవలు



పుణ్యకోటి వాహనంపై స్వామివారి తిరువీధి సేవలు నిర్వహిస్తున్న అర్చకులు

నక్కపల్లి: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉపమాక వేంకటేశ్వరస్వామిని పుణ్యకోటి వాహనంపై తిరువీధి సేవలు నిర్వహించారు. ఉదయం మూలవిరాట్‌కు విశేష పూజలు, నిత్య అర్చనలు జరిపారు. దిగువ ఉత్సవమూర్తులకు రోజువారి పూజలు నిర్వహించిన అనంతరం శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారిని పుణ్యకోటి వాహనంపై ఉంచి తిరువీధి నిర్వహించారు. అనంతర రాత్రి సేవల్లో భాగంగా విశేష పూజలు, తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం జరిగాయి. ఈ కార్యక్రమాల్లో అర్చక స్వాములు వరప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు పాల్గొన్నారు.

14వ రోజుకు మత్స్యకారుల దీక్ష



దీక్ష కొనసాగిస్తున్న మత్స్యకారులు

నక్కపల్లి: బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న నిరాహార దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఇతర ప్రాంతాల్లో వ్యతిరేకించిన ఈ పార్క్‌ను రాజయ్యపేటలో ఏర్పాటు చేయడం కుదరదని పలువురు మత్స్యకారులు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను తమ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసేందుకు ఒప్పుకునేది లేదన్నారు. హోంమంత్రి వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాణాలైనా ఇస్తాం..బల్క్ డ్రగ్ పార్క్‌ను అడ్డుకుంటామంటూ వారు హెచ్చరించారు.

వేతన బకాయిల కోసం ఆందోళన



ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, పారిశుధ్య సిబ్బంది

కశింకోట: తమకు వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ స్థానిక మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద శనివారం ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజనం కార్మికులు, పారిశుధ్య సిబ్బంది ధర్నా చేశారు. ముందుగా స్థానిక జాతీయ రహదారి నుంచి ఎంఈవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.డి.వరలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు, మెనూ బిల్లులు ఇవ్వలేదని, తేగాడ వద్ద ఉన్న మోడల్ స్కూలులో 9 నెలలుగా మెనూ బిల్లులు చెల్లించ లేదన్నారు. అప్పులు తెచ్చి భోజన పథకాన్ని నిర్వహించాల్సిన పరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పాఠశాలల్లో పని చేసే పారిశుధ్య సిబ్బంది కూడా వేతనాలు లేక అల్లాడుతున్నారన్నారు. సత్వరమే నిధులు విడుదల చేసి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఈవోలు సురేష్‌కుమార్, కె.ఎస్.ఎన్. మూర్తిలకు వినతి పత్రం అందజేశారు.

సౌభాగ్యదాయిని.. ఐశ్వర్యప్రదాయిని

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు





మహాలక్ష్మీదేవి అలంకరణలో సతకంపట్టు కనక దుర్గమ్మ , సత్యనారాయణపురం కనకదుర్గమ్మ కొండపైన కాత్యాయనీ దేవి అలంకరణ



నూకాంబిక అమ్మవారిని దర్శించుకుంటున్న కలెక్టర్ విజయకృష్ణన్



గౌరీదేవి సారె ఊరేగింపులో మహిళల సందడి





వాఘ్రవాహిని దేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు, కశింకోట కనకదుర్గ ఆలయంలో లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు



లలితా త్రిపుర సుందరీదేవిగా సర్వమంగళాంబ



గవరపాలెం పార్కు సెంటర్‌లో అమ్మవారి ఊంజల్ సేవ

అనకాపల్లి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం దుర్గాదేవి అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

- స్థానిక సతకంపట్టు కనకదుర్గమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై పట్టణంలో పురవీధుల మీదుగా ఊరేగించారు.
- స్థానిక గవరపాలెం పార్కు సెంటర్ వద్ద నవయువతరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మవారి మండపంలో అమ్మవారి ఊంజల్ సేవా కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు.
- స్థానిక నిదానందొడ్డి కామాక్షిదేవి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.
- స్థానిక మెయిన్‌రోడ్డు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు వాఘ్రవాహిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.
- స్థానిక గవరపాలెం నూకాంబిక అమ్మవారిని కలెక్టర్ విజయకృష్ణన్, ఆర్డీవో షేక్ ఆయిషా దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. సుమారు 1500 మంది భవానీ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ సహాయ కమిషనర్ కె.ఎల్.సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.
- స్థానిక గవరపాలెం గౌరీ పంచాయతన దేవాలయంలో గౌరీదేవి.. అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు వివిధ రకాలైన పిండి వంటకాలను తయారు చేసి పట్టణంలో ఊరేగించి, అమ్మవారికి సమర్పించారు.
- సత్యనారాయణపురం పంచాయతీ కనకదుర్గమ్మ కొండపైన కాత్యాయనీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం సుమారు 1600 మంది భక్తులకు అన్నదానం చేశారు.

కశింకోట: స్థానిక జాతీయ రహదారి పక్కన ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆరో రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరీ దేవీగా దర్శనమిచ్చారు. శివాలయంలో సర్వమంగళాంబను కూడా లలిత త్రిపుర సుందరీదేవిగా అలంకరించి అర్చకులు వి.చిదంబరం, వి.కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. పెద్దగుమ్మం వద్ద దుర్గమాంబ ఆలయంలో భవానీ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గవరపేట, ద్వారపురెడ్డి వీధి, పెద బజారు. పూసర్ల వీధి, అమరపల్లి వీధి, హౌసింగ్ కాలనీ, గోవిందరావు కాలనీ, సత్తెమ్మ కాలనీ, గౌరమ్మ ఆలయం, అగ్రహారం తదితర ప్రాంతాల్లో భవాని భక్తులు ప్రత్యేక పూజలు, భక్తి పాటలు ఆలపిస్తూ భజన కార్యక్రమాలు నిర్వహించారు.

అనకాపల్లి టౌన్: స్థానిక వేల్పులవీధిలోని రజక కాలనీలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భరత్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీ రామరాజు, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు తదితరులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోనా ఉమ, కొంకి శ్రీరామమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు చంతన హనుమంత్‌రావు, కింతాడ శ్రీరామమూర్తి, జామి చిన్న తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: స్థానిక విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న నవదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని వైఎస్సార్‌సీపీ 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, జానకీరామరాజు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ ఆలయ కమిటీ సభ్యులు నడిశెట్టి మధు, ఉగ్గిన శ్రీనివాసరావు, అల్లు త్రినాథ్, రాజనాల శ్రీకాంత్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



మహిషాసురమర్ధినిగా కామాక్షిదేవి అలంకరణ



కనదుర్గమ్మని దర్శించుకుంటున్న కార్పొరేటర్ మందపాటి సునీత జానకీరామరాజు దంపతులు



కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న మలసాల భరత్‌కుమార్

సస్యరక్షణ చర్యలతో మంచి దిగుబడులు



మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ ముకుందరావు

అనకాపల్లి: ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల పంటలో ఆశించిన దిగుబడులు సాధించవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్.ముకుందరావు తెలిపారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో శనివారం టీ అండ్ వీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఆగస్టులో కురిసిన వర్షాలకు జిల్లాలో 90 శాతం విస్తీర్ణంలో వరినాట్లు పూర్తయ్యాయన్నారు. వరి పంటలో పాము పోడ, ఆకుముడత, సుడిదోమ వంటి చీడపీడలను గుర్తించామన్నారు. వరిలో పొటాషియం లోపం కూడా అధికంగా కనిపిస్తుందన్నారు. నివారణ కోసం సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి సీహెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యూరియా అధిక వినియోగాన్ని తగ్గించడం కోసం రైతుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త బి.భవాని మాట్లాడుతూ పాముపొడ తెగులు, సుడిదోమ నివారణకు హెక్సాకోనజోల్ రెండు మిల్లీలీటర్లు, ఆసిఫికేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఆకుముడత నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందు రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.అప్పలస్వామి, పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వి.శ్రీలత, కె.వి.రమణమూర్తి, డి.ఉమామహేశ్వరరావు, సీహెచ్.సీలారామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఘటాల ఊరేగింపు



తిమ్మరాజుపేటలో ఘటాలను ఊరేగిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం: మండలంలోని తిమ్మరాజుపేటలో దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఘటాల ఊరేగింపు ఘనంగా జరిగింది. అమ్మవారిని పలు రూపాల్లో అలంకరించారు. దీపాలంకరణ, జ్యోతి వెలగింపు కార్యక్రమాలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

రేపు ప్రత్యేక వైద్య శిబిరం

అనకాపల్లి: ఎన్టీఆర్ ఆస్పత్రి ఎదురుగా ఆవరణలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లలు, మహిళలకు స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలన్నారు.